# అడ్మిషన్లు తెస్తేనే కొలువు..!



## నిర్మల్ జిల్లాలో విద్యా సంస్థల బెదిరింపులు!

**ప్రజాపక్షం / నిర్మల్ :** నిర్మల్ జిల్లాలోని ప్రైవేట్ పాఠశాలలు కార్పోరేట్ కళాశాలల్లో విద్యాబోధన కంటే వ్యాపారానికే ఎక్కువ ప్రాధాన్యత ఇస్తున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. విద్యార్థులకు జ్ఞానాన్ని పంచి, వారి భవిష్యత్తును తీర్చిదిద్దాల్సిన ఉపాధ్యాయులను యజమాన్యాలు ప్రస్తుతం కేవలం మార్కెటింగ్ ఏజెంట్లుగా మార్చి వేస్తున్నాయి. విద్యా సంవత్సరం ప్రారంభం కావడానికి ముందే ఉపాధ్యాయులపై అడ్మిషన్ల భారాన్ని మోపుతూ, వారిని తీవ్ర మానసిక ఒత్తిడికి గురిచేస్తున్నాయి. ఈ విచిత్రమైన పరిస్థితి వల్ల జిల్లాలోని వేలాది మంది ప్రైవేటు ఉపాధ్యాయుల జీవితాలు అస్తవ్యస్తంగా మారుతున్నాయి.సాధారణంగా మే నెలలో ఉపాధ్యాయులు వేసవి సెలవులను ఎంజాయ్ చేయాల్సి ఉండగా, నిర్మల్ జిల్లాలోని పరిస్థితి అందుకు భిన్నంగా ఉంది. ప్రతి ఉపాధ్యాయుడు కనీసం 5 నుండి 10 మంది కొత్త విద్యార్థులను పాఠశాలలో చేర్పించాలని యాజమాన్యాలు కఠినమైన లక్ష్యాలు విధిస్తున్నాయి. ఈ టార్గెట్లను రీచ్ కావడానికి ఉపాధ్యాయులు మండుటెండల్లో కరపత్రాలు పట్టుకొని గ్రామాల వెంట, విద్యార్థుల ఇళ్ళ వెంట తిరగాల్సి వస్తోంది. పాఠాలు చెప్పటంలో ఎంతటి ప్రతిభ ఉన్నా అడ్మిషన్లు తీసుకురాకపోతే వారిని అసమర్థులుగా ముద్ర వేస్తున్న పరిస్థితి నెలకొంది.నిర్మల్ జిల్లాలోని ప్రైవేటు పాఠశాలల్లో పనిచేసే టీచర్లకు ఉద్యోగ భద్రత అనేది మచ్చుకైనా కనిపించడం లేదు. అడ్మిషన్ల టార్గెట్ పూర్తి చేయని వారిని ఎటువంటి ముందస్తు సమాచారం లేకుండానే ఉద్యోగాల నుండి తొలగిస్తామని యాజమాన్యాలు బాహటంగా హెచ్చరిస్తున్నాయి. దీనికి తోడు ఆర్థిక వేధింపులు, కూడా తోడవుతున్నాయి. అడ్మిషన్లు తీసుకురాని వారికి వార్షిక ఇంక్రిమెంట్లు, ఇవ్వడమే కాకుండా ఏడాదికి కేవలం 10 నెలల జీతం మాత్రమే చెల్లిస్తూ మిగిలిన రెండు నెలల వేతనాన్ని ఎగ్గోట్టుతున్నారు. విద్యాశాఖ నిబంధనలు గాలికి వదిలేసి, టీచర్లకు ఈ.ఎస్.ఐ. మరియు ఈపిఎఫ్ వంటి కనీస సామాజిక భద్రత సౌకర్యాలను కూడా కల్పించడం లేదు.

### స్థానిక నిరుద్యోగులకు అన్యాయం

జిల్లాలో సుమారు 201 ప్రైవేటు విద్యా సంస్థలు ఉన్నప్పటికీ, వాటిలో స్థానిక అభ్యర్థులకు తగిన గుర్తింపు లభించడం లేదు. ప్రిన్సిపాల్ నుంచి ఇతర ఉన్నత స్థాయి పోస్టుల వరకు ఇతర రాష్ట్రాల లేదా పొరుగు జిల్లాల వారికే యాజమాన్యాలు అవకాశం కల్పిస్తున్నాయి. నిర్మల్ జిల్లాలోనే అర్హత కలిగిన పోస్ట్ గ్రాడ్యుయేట్లు, బిఈడి పూర్తి చేసిన అభ్యర్థులు వేల సంఖ్యలో ఉన్నా వారిని కేవలం తక్కువ వేతనాలకే కింది స్థాయి పోస్టుల్లో వాడుకుంటున్నారు. కార్పోరేట్ సంస్థల ఈ ఇతర ప్రాంతాల వారికి ప్రాధాన్యత విధానం వల్ల జిల్లాలోని విద్యావంతులైన యువత ఉపాధి కోల్పోయి కూలీ పనులకు వెళ్ళాల్సిన దుస్థితి ఏర్పడుతోంది.

### విద్యాశాఖ చర్యలు తీసుకోవాల్సిన ఆవశ్యకత

నిర్మల్ జిల్లాలో విద్యా వ్యాపారంగా మారుతున్న తీరుపై విద్యార్థి సంఘాలు , ఉపాధ్యాయ సంఘాలు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. కార్పోరేట్ పాఠశాలలు, కళాశాలల్లో జరుగుతున్న ఈ అక్రమాలను అరికట్టడానికి జిల్లా విద్యాశాఖ అధికారులు, తక్షణమే రంగంలోకి దిగాలి, ఉపాధ్యాలపై అడ్మిషన్ల భారాన్ని తగ్గించి వారికి పని భద్రత కల్పించేలా చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు. అలాగే, జిల్లాలోని విద్యా సంస్థల్లో స్థానిక అభ్యర్థులకే కనీసం 80 శాతం ఉద్యోగ అవకాశాలు దక్కేల నిబంధనలు కఠినతరం చేయాలి. విద్యా వ్యవస్థను కాపాడాలంటే ఈ వ్యాపార ధోరణిని అరికట్టడం ఎంతైనా అంసరం ఉంది.

## ప్రతీ పేదింటికీ సంక్షేమమే లక్ష్యం



**ప్రజాపక్షం / వాంకిడిః** ప్రజా పాలనతో ప్రతి పేదింటికి సంక్షేమ ఫలాలు అందించడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని ఆ పార్టీ మండల అధ్యక్షులు గుర్నులే నారాయణ తెలిపారు. ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా వాంకిడి మండలంలోని సోనాపూర్, గోయగాం గ్రామాల్లో కాంగ్రెస్ నాయకులు శనివారం గడపగడపకు తిరిగి ప్రజల సమస్యలను తెలుసుకున్నారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు ఉన్నా ప్రజా ప్రతినిధుల దృష్టికి తీసుకురావాలని, ప్రజల సేవ కోసం ప్రభుత్వం నిరంతరం పనిచేస్తోందని ఆయన పేర్కొన్నారు. ప్రతి అర్హ కుటుంబానికి 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రైతులకు రుణమాఫీ వంటి పథకాల ద్వారా నేరుగా లబ్ధి చేకూరుతోందని వివరించారు. యూత్ అధ్యక్షులు ఉప్పుల కృష్ణ, జాబోరే గణేష్, మండోకర్ అనిల్, సమేలా సర్పంచ్ వడ్గురే సంతోష్, సెల్వాట్కర్ పెంటు, డికొండ మహేష్, మండోకర్ మల్లయ్య, వడై పొండు, మడవి మనోహర్, సిడం లచ్చు పాల్గొన్నారు.

## గ్రామాల అభివృద్ధికి.. కాంగ్రెస్ సర్కార్ పెద్దపీట



**ప్రజాపక్షం / గజ్వేల్:** నియోజకవర్గానికి సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం 35 వేల ఇండ్లు మంజూరీ చేసినట్లు గజ్వేల్ నియోజకవర్గ కాంగ్రెస్ ప్రచార కమిటీ చైర్మన్ నిమ్మ రంగారెడ్డి పేర్కొన్నారు. గ్రామాల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని, ఇందులో భాగంగానే రూ 5 కోట్ల 41 లక్షల వ్యయంతో సిసి రోడ్లు, మురికి కాల్వల నిర్మాణానికి మంజూరీ చేసిందని చెప్పారు. పార్టీలకు అతీతంగా నిధులు, ప్రభుత్వ పథకాలు వర్తింపజేస్తుండగా, త్వరితగతిన పనులు పూర్తి చేయాలని కోరారు. అభివృద్ధి, ప్రజా సంక్షేమాన్ని కాంక్షిస్తూ సీఎం రేవంత్ రెడ్డి అర్హులైన ప్రతి పేదకు ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు, సన్న బియ్యం పంపిణీ తదితర కేటాయిస్తున్నట్లు చెప్పారు. రూ 2 లక్షల వరకు పంట రుణమాఫీ, సన్నధాన్యానికి రూ 500 బోనస్ చెల్లిస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం చారిత్రాత్మక నిర్ణయం తీసుకోగా, రైతు భరోసా నిధుల విడుదలతో రైతులు సంతోషంగా ఉన్నట్లు పేర్కొన్నారు. అభివృద్ధికి సీఎం రేవంత్ రెడ్డి అడిగినన్ని నిధులు ఇస్తుండగా, విద్య, వైద్యం, రవాణా, పారిశ్రామిక రంగాలకు పెద్దపీట వేస్తున్నట్లు వివరించారు.

## పొన్నారం ఉర చెరువుకు పునర్వైభవం



**ప్రజాపక్షం / మందమర్రిః** మంచిర్యాల జిల్లా మందమర్రి మండలం పొన్నారం గ్రామంలోని ప్రాచీన ఉర చెరువు పునర్వైభవం కోసం గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో మట్టి పూడికతీత పనులు ప్రారంభమయ్యాయి. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రజా పాలన ,ప్రగతి ప్రణాళిక 99 రోజుల ప్రత్యేక కార్యక్రమంలో భాగంగా శనివారం సర్పంచ్ పెంచాల మధు ఈ పనులను ప్రారంభించారు. చెరువులను సంరక్షించడం, భూగర్భ జల మట్టాలను పెంపొందించడం లక్ష్యంగా ఈ కార్యక్రమం చేపట్టినట్లు ఆయన తెలిపారు. సంవత్సరాలుగా పేరుకుపోయిన మట్టి వల్ల చెరువు నీటి నిల్వ సామర్థ్యం తగ్గిందని, వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకొని ముందస్తుగా పూడికతీత పనులు చేపట్టినట్లు వివరించారు. ఈ పనుల వల్ల రైతులకు సాగునీరు సమృద్ధిగా అందడమే కాకుండా పశువుల తాగునీటి అవసరాలు కూడా తీరుతాయని పేర్కొన్నారు. గ్రామాభివృద్ధికి చెరువుల పరిరక్షణ కీలకమని, ప్రభుత్వ కార్యక్రమాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.వ్యవసాయ అధికారి కిరణ్మయి, నీటిపారుదల శాఖ ఏఈ పుష్ప, గ్రామ ప్రజాప్రతినిధులు, రైతులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## కొనుగోలులో జాప్యంపై నిరసన

**ప్రజాపక్షం / లోకేశ్వరం :** మొక్కజొన్న కొనుగోలు ప్రక్రియలో నెలకొన్న జాప్యంపై నిర్మల్ జిల్లా లోకేశ్వరం మండల కేంద్రంలో నిరసన వ్యక్తమైంది. కొనుగోలు ప్రక్రియ అస్తవ్యస్తంగా ఉందంటూ ముథోల్ సమన్వయ నాయకులు లోలం శ్యాం సుందర్ తీవ్రంగా విమర్శించారు. శనివారం ఆయన మండల నాయకులతో కలిసి స్థానిక కొనుగోలు కేంద్రాలను సందర్శించి క్షేత్రస్థాయిలో రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. ఎండల తీవ్రత దృష్ట్యా రైతులు తమ పంటను అమ్ముకోవడానికి కేంద్రాల వద్ద పడిగాపులు కాస్తున్నారని, ప్రభుత్వం వెంటనే స్పందించి పూర్తి స్థాయిలో కొనుగోలు కేంద్రాలు ప్రారంభించి రైతులను ప్రారంభించి రైతులకు అండగా నిలవాలని డిమాండ్ చేశారు. జొన్న కొనుగోలు కేంద్రాలను యుద్ధ ప్రతిపదికన ఏర్పాటు చేసి, నిబంధనల ప్రకారం వెంటనే సేకరణ చేపట్టకపతే రైతులతో కలిసి పోరాటాన్ని ఉధృతం చ్తేమని ఆయన అధికారులను హెచ్చరించారు. మండల నాయకులు, రైతులు, ఇతర ప్రజా ప్రతినిధఉలు పాల్గొన్నారు.

## కార్మికులను ఇబ్బంది పెడితే ఊరుకోం

### ఎఐటియుసి డిప్యూటీ ప్రధాన కార్యదర్శి కందికట్ల

**ప్రజాపక్షం / శ్రీరాంపూర్ః** సింగరేణి కార్మికుల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ఏఐటియుసి నాయకులు శనివారం శ్రీరాంపూర్ ఏరియాలోని ఆర్కే7 గనిని సందర్శించి కార్మికులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఏఐటియుసి డిప్యూటీ ప్రధాన కార్యదర్శులు కందికట్ల వీరభద్రయ్య, ముస్కే సమ్మయ్య మాట్లాడుతూ అనారోగ్యంతో బాధపడుతున్న కార్మికులకు వైద్యుల సిఫార్సులు ఉన్నప్పటికీ సర్ఫేస్ డ్యూటీ ఇవ్వకుండా అండర్‌గ్రౌండ్‌లో విధులు చేయాలని ఒత్తిడి తీసుకురావడం సరికాదని పేర్కొన్నారు. సీఎంఓ సూచనలను పట్టించుకోకుండా కార్మికులను బలవంతంగా గనిలో పనిచేయించడం వల్ల ఏదైనా ప్రమాదం జరిగితే అధికారులే బాధ్యత వహించాల్సి ఉంటుందని వారు హెచ్చరించారు. సమస్యలపై గని మేనేజర్‌తో చర్చించగా సానుకూలంగా స్పందించినట్లు నాయకులు తెలిపారు. బ్రాంచ్ కార్యదర్శి ఎస్కే బాజీ సైదా, అసిస్టెంట్ బ్రాంచ్ కార్యదర్శి మోత్కూరి కొమురయ్య, నాయకులు అఫ్రోజ్ ఖాన్, మారేపల్లి సారయ్య, సదానందం, బానేష్, యాదగిరి పాల్గొన్నారు.



## లోయర్ డ్యామ్ మరమ్మతులకు రూ.50 లక్షలు మంజూరు

### ఎమ్మెల్యే పాల్వాయి హరీష్ బాబు

**ప్రజాపక్షం / కాగజ్ నగర్ః** కాగజ్ నగర్ మండలంలోని ఈజ్గాం విలేజ్ నంబర్4లో జరుగుతున్న రైతు వారోత్సవాల్లో భాగంగా సిర్పూర్ శాసన సభ్యులు డా. పాల్వాయి హరీష్ బాబు శనివారం లోయర్ డ్యామ్‌ను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డ్యామ్ షటర్లు, సైఫాన్ మరమ్మతుల కోసం తక్షణమే రూ. 50 లక్షలు మంజూరు చేస్తున్నట్లు ప్రకటించారు. వర్షాకాలం ప్రారంభమయ్యే లోపు పనులన్నీ పూర్తి చేసి రైతులకు ఊరట కల్పించాలని ఇరిగేషన్ అధికారులను ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వ ఆర్థిక పరిస్థితి బాగోలేకపోయినప్పటికీ అభివృద్ధి పనులకు నిధులు కేటాయించేలా కృషి చేస్తున్నట్లు ఆయన తెలిపారు. కుమురం భీమ్ ప్రాజెక్టు కాలువ భూసేకరణ కోసం ఉప ముఖ్యమంత్రితో మాట్లాడి రూ. 5 కోట్లు విడుదల చేయించానని, దీనివల్ల కాలువ పనులు వేగంగా జరుగుతున్నాయని వివరించారు. వచ్చే వానాకాలం నాటికి కాగజ్ నగర్ మండలానికి సాగునీరు అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ ఈఈ ప్రభాకర్, డీఈలు తిరుపతి, భద్రయ్య, ఏఈలు క్రాంతి, స్వామి, సర్పంచ్ బికాస్ ఘరమీ, నాయకులు అమిత్ బిశ్వాస్, రవీందర్, అభినాథ్ వైద్య, రణ్వీర్ బిశ్వాస్, నవీన్ గౌడ్ పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు ప్రక్రియ వేగవంతం

### కలెక్టర్ కుమార్ దీపక్



**ప్రజాపక్షం / మంచిర్యాలః** జిల్లాలో వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియను మరింత వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అధికారులను ఆదేశించారు. శనివారం నస్పూర్ లోని సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో మంచిర్యాల నియోజకవర్గ స్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు, అదనపు కలెక్టర్లు పి. చంద్రయ్య, రాములుతో కలిసి ధాన్యం కొనుగోలు, తరలింపు, లారీలు, హమాలీల లభ్యతపై చర్చించారు.రైతు సంక్షేమంలో భాగంగా ప్రభుత్వం మద్దతు ధర చెల్లించి నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు చేస్తోందని తెలిపారు. కొనుగోలు కేంద్రాల నిర్వహణను స్వయం సహాయక సంఘాలు సమర్థవంతంగా చేపట్టేలా అధికారులు పర్యవేక్షించాలని సూచించారు. జిల్లాలో సాగువుతున్న ధాన్యంలో 65 శాతం మంచిర్యాల నియోజకవర్గంలోనే ఉందని, ఇప్పటివరకు 25 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసినట్లు వెల్లడించారు. ఈ నెల చివరి నాటికి 80 శాతం కొనుగోళ్లు పూర్తి చేయాలని, అకాల వర్షాల నేపథ్యంలో ధాన్యం తడ వకుండా గోదాములకు తరలించాలని ఆదేశించారు. దండేపల్లి, లక్షెట్టిపేట, హాజీపూర్ మండలాల్లో కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలని, లారీలు, హమాలీల కొరత లేకుండా చూడాలని కోరారు. మున్సిపల్ మేయర్ ధర్ని మధుకర్, డిప్యూటీ మేయర్ సల్లా రమ్య, ఆర్డీవో శ్రీనివాస్ రావు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ఏసీ గదుల్లో కూర్చుంటే రైతుల సమస్యలు తీరుతాయా?

### అధికారులపై ం ఎమ్మెల్యే ఆగ్రహ



**ప్రజాపక్షం/మెదక్ :** ధాన్యం కొనుగోలు ప్రక్రియ, రైతుల సమస్యలను అధికారులు క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ చేయాలని, ఏసీలో కూర్చుంటే రైతుల సమస్యలు తీరవని మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు అధికారుల పై ఆగ్రహం వ్యక్తం చేశారు. ధాన్యం కొనుగోలుకు సంబంధించి జిల్లా యంత్రాంగం అన్ని చర్యలు తీసుకుంటున్న రోడ్లపైకి రైతులు ఎందుకు వస్తున్నారని ప్రశ్నించారు. శనివారం కలెక్టరేట్ మీటింగ్ హాల్లో మున్సిపల్ చైర్ పర్సన్ రాధికా భూపతి రాజు, వైస్ చైర్మన్ దొంతి నరేష్ గౌడ్, అదనపు కలెక్టర్ నగేష్, సివిల్ సప్లై అధికారి నిత్యానంద్, సివిల్ సప్లై డీఎం జగదీష్, డిఎస్పీ ప్రసన్న కుమార్, మార్కెటింగ్ ట్రాన్స్పోర్ట్, రెవెన్యూ, పోలీస్, ఇతర శాఖల అధికారులతో ఎమ్మెల్యే రోహిత్ రావు సమీక్షా సమావేశం నిర్వహించారు. రాష్ట్ర ప్రబుత్వం రైతుల పక్షపాతి అని ధాన్యం తరలింపు ప్రక్రియలో ఆలస్యం అవుతుందని, రైస్ మిల్లులో హమాలీల సమస్యను పరిష్కరించుకోవాలన్నారు. ధాన్యం తరలింపు సరిగ్గా లేక రైతుల పెట్రోల్ బాటిల్ తో రోడ్ల పైకి వచ్చారని ఇలాంటి సంఘటనకు ఎవరు బాధ్యులు అని ప్రశ్నించారు. తమది రైతు ప్రభుత్వమని, రైతు సమస్యల పై తప్పకుండా గళం ఎత్తుతామని తెలిపారు. ముఖ్యమంత్రి, మంత్రులు 24 గంటలు రైతుల కోసం అహర్నిశలు శ్రమిస్తున్నట్లు వివరించారు. తాను ప్రజలు, రైతులు ఎన్నకుంటే వచ్చానని వారికోసం ఎవరినైనా ప్రశ్నిస్తానని స్పష్టం చేశారు. తక్షణమే అధికారులు స్పందించి ధాన్యం కొనుగోలును స్పీడ్ అప్ చేయాలని అధికారులు ఆదేశించారు. ధాన్యం సేకరణ సజావుగా నిర్వహిస్తామని, హమాలీల సమస్యను పరిష్కరిస్తామని, రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ధాన్యం కొనుగోలు చేపడతామన్నారు. నాలుగైదు రోజుల్లో మరింత స్పీడ్ అప్ చేసి రైస్ మిల్లుల వద్ద అన్ లోడింగ్ ప్రక్రియను సైతం త్వరిత గతిన చేపడతామన్నారు. అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## రూ.4.29 కోట్ల నీతి ఆయోగ్ నిధులు

### కలెక్టర్ రిజర్షిషా



**ప్రజాపక్షం/మావలః** ఆదిలాబాద్ జిల్లాలోని గిరిజన ప్రాంతాల అభివృద్ధి, రైతుల ఆర్థికాభివృద్ధి కోసం నీతి ఆయోగ్ రూ.4.29 కోట్ల నిధులను మంజూరు చేసిందని జిల్లా కలెక్టర్ రాజర్షిషా తెలిపారు. శనివారం ఆయన ఒక ప్రకటన విడుదల చేస్తూ.. నీతి ఆయోగ్ విండో2 ఇన్నోవేషన్ కేటగిరి కింద జిల్లా నుండి పంపిన ప్రతిపాదనల్లో రెండు కీలక ప్రాజెక్టులకు ఆమోదం లభించిందని వెల్లడించారు. నార్నూర్ బ్లాక్‌లోని 20 గ్రామాలకు చెందిన 370 గిరిజన కుటుంబా ల లబ్ధికోసం రూ.40 లక్షలతో లక్క సాగు అభివృద్ధి ప్రాజెక్టును చేపట్టనున్నట్లు పేర్కొన్నారు. దీని ద్వారా గిరిజనులకు శాస్త్రీయ పద్ధతుల్లో శిక్షణ ఇచ్చి అదనపు ఆదాయం కల్పిస్తామన్నారు. సక్రమంగా వినియోగించి రైతుల జీవనోపాధిని మెరుగుపరుస్తామని కలెక్టర్ స్పష్టం చేవారు.

## మత్స్యసహకార సంఘంతో యువకులకు ఉపాధి

### నారాయణఖేడ్ ఎమ్మెల్యే పట్లోళ్ల సంజీవరెడ్డి

**ప్రజాపక్షం/పెద్ద శంకరంపేట :** మండల పరిధిలోని చిలపల్లి గ్రామంలో శనివారం నూతన మత్స్యపరిశ్రమిక సహకార సంఘాన్ని నారాయణఖేడ్ నియోజకవర్గం శాసనసభ్యులు సంజీవరెడ్డి ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో మత్స్యకారుల ఆర్థికాభివృద్ధి, ఉపాధి అవకాశాల పెంపు, స్వయం సమృద్ధి, లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిస్తోందన్నారు. చిలపల్లి గ్రామంలో ఎక్కువగా ముదిరాజ్ సామాజిక వర్గానికి చెందిన వారు ఉన్నందున ఇక్కడ ఉపాధి చేసే యువకులు ఎక్కువ మంది ఉన్నారని గ్రామ పెద్దలు మత్స్య సహకార సంఘం ఏర్పాటు చేయాలని నా దృష్టికి తీసుకురావడంతో మత్స్యసహకార సంఘం ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. మండల అధ్యక్షులు మధుసూదన్, సర్పంచుల ఫోరం అధ్యక్షుడు పెరుమాళ్ గౌడ్, రాజు కుమార్, రోమాల సాయిలు, రవీందర్, సుభాష్, రాములు, జైపాల్ గౌడ్, ప్రశాంత్ రెడ్డి, వెంకట్ రావు, శ్రీనివాస్, రవి, విఠల్ అనంత్, ఆనంద్, సంగయ్య, హరిప్రసాద్ రెడ్డి, శివ, రాములు పాల్గొన్నారు.

## కొనుగోలు కేంద్రాల వద్ద ధాన్యం సేకరణ వేగవంతం

### కలెక్టర్ ఇలా త్రిపాఠి




**ప్రజాపక్షం/ నిజామాబాద్ :** వరిధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా ధాన్యం సేకరణ ప్రక్రియను వేగవంతం చేయాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి సూచించారు. ధాన్యం కొనుగోలు, ఫార్మర్ రిజిస్ట్రీ, జనాభా గణన, విద్యా వారోత్సవాలపై శనివారం హైదరాబాద్ నుంచి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు సంబంధిత ఉన్నతాధికారులతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఫార్మర్ రిజిస్ట్రీ ప్రక్రియ అన్ని జిల్లాల్లో వంద శాతం పూర్తయ్యేలా చూడాలన్నారు. సెల్ఫ్ ఎన్యుమరేషన్‌కు ఒక్క రోజే మిగిలి ఉండటంతో ప్రక్రియను వేగవంతం చేయాలన్నారు. రాష్ట్రంలో పది లక్షలకు పైగా ప్రభుత్వ ఉద్యోగులు ఉన్నారని, వీరంతా స్వీయ గణన చేసుకోవాలని ఆదేశించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లు చేయాలన్నారు. ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రో జుల కార్యాచరణలో భాగంగా ఈనెల 11 నుం చి నిర్వహించే విద్యా వారోత్సవాలను విజయవంతం చేయాలని సిఎస్ దిశా నిర్దేశం చేశారు. వీసీ అనంతరం కలెక్టర్ ఇలా త్రిపాఠి అధికారులకు కీలక సూచనలు చేశారు. ధాన్యం కొనుగోలు కేం ద్రాల నిర్వహణను క్షేత్రస్థాయిలో పకడ్బంధీగా పర్యవేక్షణ జరపాలని ఆదేశించారు. కేంద్రాలకు రైతులు ధాన్యం తెచ్చిన వెంటనే నాణ్యతా ప్రమాణాలకు లోబడి ఉంటే వెంటనే తూకం జరిపించాలని సూచించారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంటనే నిర్ధేశిత రైస్‌మిల్లులకు తరలించాలన్నారు. ధాన్యం లోడింగ్ అన్‌లోడింగ్‌లో జాప్యం జరగకుండా సరిపడా సంఖ్యలో హమాలీలు అందుబాటులో ఉండేలా చూసుకోవాలని వారికి భోజన సౌకర్యం కల్పించాలని కలెక్టర్ సూచించారు. అకాల వర్షాలకు ధాన్యం తడిసి పోకుండా ముందు జాగ్రత్తలు తీసుకోవాలని, వాతావరణ పరిస్థితులపై రైతులను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేయాలన్నారు.నిర్ణీత గడువులోపు జిల్లాలో అత్యధిక మంది స్వీయగనన పూర్తి చేసుకునేలా చొరవ చూ పాలన్నారు. చేపట్టనున్న విద్యా వారోత్సవాలను షెడ్యూల్ ప్రకారం పకడ్బంధీగా నిర్వహించి విజయవంతం చేయాలన్నారు. డీఈఓ అశోక్, డీసీఓ శ్రీనివాస్, ఎఎస్ఓ అరవింద్‌రెడ్డి, ఎన్నికల విభాగం పర్యవేక్షకులు బాలరాజ్ పాల్గొన్నారు.

## జనగణనకు అందరూ సహకరించాలి

**ప్రజాపక్షం/మెదక్ :** జనగణన 2027 విజయవంతానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని మెదక్ జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. జనగణనలో భాగంగా సెల్ఫ్ ఎన్యుమరేషన్ ప్రక్రియపై ప్రజల్లో అవగాహన కల్పిస్తున్నామన్నారు. దేశ అభివృద్ధి ప్రణాళికలకు జనగణన అత్యంత కీలకమని తెలిపారు. మే 10 రాత్రి 12.00 వరకు సెల్ఫ్ ఎన్యుమరేషన్ ముగియనున్నందున ప్రతి ఒక్కరు సెల్ఫ్ ఎన్యుమరేషన్ చేసుకోవాలన్నారు. 11 నుండి జనగణన ఇంటింటి సర్వే ఉంటుందని ప్రతి ఒక్కరు సహకరించాలని తెలిపారు. ప్రజలు స్వయంగా తమ కుటుంబ వివరాలను ఆన్‌లైన్ ద్వారా నమోదు చేసుకునే విధానమే సెల్ఫ్ ఎన్యుమరేషన్ చేసుకోవాలన్నారు.ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు, వనరుల పంపిణీ, అభివృద్ధి కార్యక్రమాల రూపకల్పనలో జనగణన సమాచారం కీలక పాత్ర పోషిస్తుందని ఆమె పేర్కొన్నారు.

## ఆరోగ్యం, శారీరక దృఢత్వంపై శ్రద్ధ..

### ఎస్పి అఖిల్ మహాజన్



**ప్రజాపక్షం/ఆదిలాబాద్ అర్బన్:** పోలీసు సిబ్బంది ప్రతి రోజూ వ్యాయామం చేస్తూ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని, శారీరక దృఢత్వాన్ని కలిగి ఉండాలని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ సూచించారు. శనివారం ఏఆర్ హెడ్ క్వార్టర్స్‌లో నిర్వహించిన పరేడ్‌లో ఆయన పాల్గొని సిబ్బందికి మార్గదర్శనం చేశారు. పోలీసులు క్రమశిక్షణ, సమయపాలన పాటించాలని, విధుల పట్ల నిర్లక్ష్యం వహించవద్దని ఆదేశించారు. లోన్లకు షూరిటీ ఇచ్చే సమయంలో అప్రమత్తంగా ఉండాలని, లేనిపక్షంలో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొవాల్సి వస్తుందని హెచ్చరించారు. 50 ఏళ్లు పైబడిన సిబ్బందికి ప్రత్యేకంగా యోగా తరగతులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. డిఎస్పిలు ఎల్ జీవన్‌రెడ్డి, పోతారం శ్రీనివాస్, కమతం ఇంద్రవర్ధన్, సిఐలు, ఆర్ఐలు, ఎస్ఐలు పాల్గొన్నారు.

## మెదక్ నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యం..

### ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్‌రావు



**ప్రజాపక్షం/రామాయంపేట:** దక్ నియోజకవర్గ అభివృద్దే లక్ష్యంగా పని చేస్తున్నామని మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్‌రావు అన్నారు. శనివారం రామాయంపేట మండలంలో 3.20కోట్ల నిధులతో పలు అభివృద్ధి పనులకు శంఖుస్థాపనలు, ప్రారంబోత్సవాలు చేశారు. శివ్వాయిపల్లి గ్రా మంలో 20లక్షల వ్యయంతో నిర్మించిన పంచాయతి భవనాన్ని ప్రారంబించారు. సుతార్‌పల్లిలో 20లక్షల వ్యయంతో నిర్మించిన పంచాయతి భవనాన్ని ప్రారంబించిన అనంతరం గ్రామంలో నిర్మించిన ఇందిరమ్మ ఇళ్లను ప్రారంబించారు. రామాయంపేట మున్సిపాలిటిలో నగరాభివృద్ధిలో బాగంగా 2.80 కోట్ల వ్యయంతో సీసీ రోడ్లు, డ్రైనేజి పనులకు శంఖుస్థాపన చేశారు.కాంగ్రేస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాకా గ్రామాల అభివృద్ధి జరుగుతుందన్నారు.మెదక్ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తామని ప్రకటించారు.రామాయంపేట మున్సిపల్ చైర్మెన్ పుట్టినరోజు ఎమ్మెల్యే రోహిత్‌రావు చైర్మెన్ జన్మదిన వేడుకల్లో పాల్గొని సత్కరించారు. మున్సిపల్ చైర్మెన్ గజవాడ లావ ణ్య నాగరాజు, వైస్ చైర్మెన్ పోచమ్మల నవనీత గ ణేష్, కౌన్సిలర్లు నాగరాజు, పుట్టి సందీప్, దేవుని రంజిత్, రవినాయక్, బైరం స్వప్నకుమార్, ఎనిశెట్టి అశోక్‌గుప్తా, రమేష్‌రెడ్డి, సిద్దరాంరెడ్డి, సంజీవరెడ్డి, మల్లన్నగారి నాగులు, విప్లవ్, స్వామితో పాటు పాల్గొన్నారు.

## ఘనంగా వైరా ఎమ్మెల్యే రాందాస్ వివాహ వార్షికోత్సవ వేడుకలు

• కాంగ్రెస్ శ్రేణుల ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపిన నాయకులు



ప్రజాపక్షం/కారేపల్లి:వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్, లలిత దంపతుల వివాహ వార్షికోత్సవ వేడుకలను సింగరేణి మండల కాంగ్రెస్ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా నాయకులు కేక్ కట్ చేసి ఎమ్మెల్యే దంపతులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఎంఎల్ఏ దంపతులు అందరికీ ఆదర్శంగా నిలుస్తూ, కలకాలం అష్టైశ్వర్యాలతో సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు. ఈకార్యక్రమంలో సర్పంచులు బానోత్ హీరాలాల్, మోతి వీరస్వామి, అంగోత్ మాత్రు, సునావత్ కిరణ్, సొసైటీ డైరెక్టర్ అడ్డగోడ ఐలయ్య, పార్టీ జిల్లా నాయకులు గుగులోత్ భీముడు నాయక్, మాజీ కో ఆప్షన్ సభ్యులు ఎండీ హనీఫ్, మండల కిసాన్ ఖేత్ అధ్యక్షుడు కడియాల సుధాకర్, ఎంఎల్ఏ ప్రధాన అనుచరులు మేదరి రాజ్, తదితరులు పాల్గొన్నారు.

## 11 నుంచి 17 వరకు డిగ్రీ కళాశాల విద్యా వారోత్సవాలు

ప్రజాపక్షం/ ఖమ్మం: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా ఈనెల 11 నుంచి 17 వరకు ఎస్ఆర్అండ్‌బిజిఎన్ఆర్ కళాశాలలో విద్యా వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ మహ్మద్ జాకీరుల్లా శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. సోమవారం మౌలిక సదుపాయాల కల్పన, రెండవ రోజున కేంద్రక విద్యాత్మక సహాయ సమావేశం, మూడవ రోజున గ్రామీణ స్థాయిలో ఉన్నత విద్య బలోపేతానికి గ్రామ సర్పంచ్‌లతో సమావేశం, నాల్గవ రోజున విద్యార్థుల తల్లిదండ్రులు, పూర్వ విద్యార్థులతో సమావేశాలు, ప్రతిభ చూపిన వారికి సన్మానాలు తదితర కార్యక్రమాలు ఉంటాయన్నారు. ఐదవ రోజున గ్రంథాలయ జ్ఞానోత్సవం, ఆరవ రోజున ఆరోగ్య అంశాలు, ఏడవ రోజున కళాశాల సాధించిన ప్రగతి, భవిష్యత్తు ప్రణాళిక తదితర అంశాలతో కార్యక్రమాలు జరుగుతాయన్నారు. విద్యార్థులు ఈ వారోత్సవాల్లో పాల్గొనాలని ప్రిన్సిపాల్ జాకీరుల్లా కోరారు.

## రోడ్ల వెంట బలి 'పశువులు'



ప్రజాపక్షం/కల్లూరు:కల్లూరు మండల పరిధిలోని పలు గ్రామాలలో రహదారులపై పశువులు రాత్రిపూట ప్రమాదాలకు గురై బలి పశువులుగా మారుతున్నవి. మండల పరిధిలోని జాతీయ రహదారి కల్లూరు టు పెనుబల్లి, తల్లాడ మరియు కల్లూరు టు మధిర రహదారి మరియు గ్రీన్ ఫీల్డ్ హైవేపై కూడా పశువులు రాత్రి కాల సమయంలో మేతకు వదిలిన పశువులు రహదారులపై రావడంతో వాహనాలు ఢీకొనటం వలన మరణిస్తున్నవి. మరికొన్ని ద్విచక్ర వాహనాలకు తగలడం వలన వాహనదారులు బలమైన గాయాలు తగిలి కొందరు మరణిస్తున్నారు. మరికొందరు ఆసుపత్రి పాలవుతున్నారు. మరికొన్ని పశువులు అక్కడికక్కడే మరణిస్తున్నవి. దీనివలన మానవులకు ప్రాణహాని ఉన్నది మరోవైపు పాడి పశువులు కూడా మరణిస్తున్నవి. ఇరువైపులా నష్టం కలుగుతుంది. ప్రస్తుతం ఉన్న ధర ప్రకారం ఒక్కో పాడి పశువు రూ. 70 వేల వరకు ఉంది. పాడి రైతుకు నష్టం కలుగుతుంది. మరో మరోవైపు మానవులకు నష్టం కలుగుతుంది. ఈ విషయమై ఎస్సై హరితను వివరణ కోరగా వేసవికాలంలో పశువులను వదల వద్ద కాసుకోవాలని మరియు కొమ్ములకు డిజిటల్ స్టిక్కరింగ్ వేయించాలని పాడి రైతులను కోరారు.

## 13న పాలీసెట్... ఏర్పాట్లు పూర్తి

ప్రజాపక్షం/ ఖమ్మం : పాలిటెక్నిక్ కళాశాలలో ప్రవేశం కోసం ఈనెల 13న పాలీసెట్ నిర్వహిస్తున్నట్లు జిల్లా పరీక్షల సమన్వయకర్త కె. సాంబయ్య శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. పరీక్ష నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఆయన తెలిపారు. మధిరలో మూడు, ఖమ్మంలో ఆరు మొత్తం తొమ్మిది పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేయగా 3696 మంది విద్యార్థులు పరీక్షకు హాజరు కానున్నట్లు సాంబయ్య తెలిపారు. మధిర పాలిటెక్నిక్ కళాశాల, టివిఎం స్కూల్, సిపిఎస్ స్కూల్‌లో పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేయగా ఖమ్మంలో ఎస్ఆర్అండ్‌బిజిఎన్ఆర్ కళాశాల, ఎస్‌బిఐటి, కవిత మెమోరియల్ డిగ్రీ కళాశాల, దరిపల్లి అనంత రాములు ఇంజనీరింగ్ కళాశాల, డిఆర్ఎస్ డిగ్రీ కళాశాల, యూనిర్సిటీ, పోస్టు గ్రాడ్యుయేట్ కళాశాలల్లో పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. పరీక్ష ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 1.30 వరకు జరుగుతుందని 11 గంటల లోపు మాత్రమే పరీక్షా కేంద్రానికి వచ్చిన వారిని అనుమతిస్తారని సాంబయ్య తెలిపారు.

## మళ్లీ ఆక్రమణలు షురూ



గొల్లగూడెం కాలువ కట్టపై నిర్మాణాలు

ప్రజాపక్షం/ ఖమ్మం : ఖమ్మం నగరంలో మళ్లీ ప్రభుత్వ స్థలాల ఆక్రమణ షురువైంది. గతంలో ప్రభుత్వ స్థలాలు నాగార్జున సాగర్ కాలువ కట్టలను ఆక్రమించి కొందరు భారీ నిర్మాణాలు చేపట్టారు. కొందరికి సంబంధించి ప్రభుత్వం రెగ్యులర్ చేయగా మరి కొంత మందిని ఖాళీ చేయించి ఫెన్సింగ్ ఏర్పాటు చేశారు. అయితే పట్టువదలని విక్రమార్కుడిలా కొందరు స్థలాలను ఆక్రమించే ప్రయత్నం చేస్తున్నారు. ఖమ్మం కార్పోరేషన్ పరిధిలోని 12వ డివిజన్ గొల్లగూడెం రోడ్డులో ఒక వ్యక్తి కాలువ కట్టను ఆక్రమించి ఇల్లు నిర్మిస్తున్నాడు. గతంలో అధికారులు నిర్ణయించిన హద్దులు దాటి ఇంటిని నిర్మిస్తుండగా కార్పోరేషన్ అధికారులు ఆ వైపు కన్నెత్తి చూడటం లేదు. గతంలో సైతం అధికారులు పలు ఆక్రమణదారులతో కుమ్మకై ప్రభుత్వ స్థలాలను ఆక్రమణదారుల ఇష్టానుసారానికి వదిలేశారు. మధ్యలో ఉన్నతాధికారుల చర్యల కారణంగా కాస్త ఆక్రమణలు తగ్గుముఖం పట్టినా పాలక వర్గ పదవీ కాలం ముగియడంతో మరల ఆక్రమణలు షురువయ్యాయన్న ప్రచారం జరుగుతుంది. కార్పోరేషన్ అధికారులు తిరిగి సాగర్ కాలువ కట్టలపై నిర్మాణాలు చేపడుతున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

# కదలని రాసులు.. జరగని కాంటాలు!

• పడిగాపులు కాస్తున్న రైతులు • ఎగుమతుల పేరుతో రైతుల దోపిడీ



ప్రజాపక్షం/ ఖమ్మం : పంట పండించిన రైతు నానా ఇబ్బందులు పడుతున్నారు. కష్టపడి పండించిన పంటను కొనుగోలు చేసే వారు లేక ధాన్యం, మొక్కజొన్న రాసుల వద్ద పడిగాపులు కాస్తున్నారు. కొనుగోలు కేంద్రాలను రకరకాల సమస్యలు చుట్టు ముడుతున్నాయి. గోనే సంచుల సమస్య, హమాలీల సమస్య అన్నింటికి మించి ఇప్పుడు ఎగుమతి సమస్య కూడా ప్రధానంగా మారింది. రోజుల తరబడి కొనుగోలు కేంద్రాల వద్ద ఉన్న కాంటాలు వేసే పరిస్థితి లేదు. దీనికి తోడు వాతావరణ శాఖ వర్షం కురిసే అవకాశం ఉందని చెప్పడంతో రైతులు మరింత ఆందోళనకు గురవుతున్నారు. కొనుగోలు కేంద్రాల్లో మామూళ్లు తారా స్థాయికి చేరాయి. తేమ పేరుతో రైతులను ఇబ్బందులు పెడుతూ చేతులు తడిపితే అంతా బాగుంది అంటున్నారు లేదంటే తేమ సాకుగా చూపి కాంటాలను వాయిదా వేస్తున్నారు. హమాలీలు సైతం తమకు మామూళ్లు ఇస్తేనే కాంటాలు వేస్తామంటూ ప్రభుత్వం ఇచ్చేది కాకుండా అదనంగా రైతుల వద్ద నుంచి వసూళ్లు చేస్తున్నారు. ఇది చాలదన్నట్లు వాహనాలు అధిక మొత్తం చెల్లిస్తేనే లోడుకు వస్తుండడంతో ఆ అదనపు భారాన్ని రైతులపై వేస్తున్నారు. క్వింటాకు రైతుల వద్ద నుంచి రూ. 50 నుంచి రూ.100 వసూలు చేస్తున్నారు. దీనిని అధికార యంత్రాంగం కూడా కట్టడి చేయలేని పరిస్థితి. మొత్తంగా మొక్కజొన్నలు, ధాన్యం పండించిన రైతుల గోడును పాలకులు అలకించే పరిస్థితి లేదు. ఏ మంత్రి నోరు తెరిచినా గింజ మిగలకుండా కొనుగోలు చేస్తున్నామని అంటారే కానీ ఆ దిశగా చర్యలు తీసుకోవడం లేదు. వర్షాలు వచ్చే అవకాశం ఉందని హెచ్చరిస్తున్న నేపథ్యంలోనైనా త్వరితగతిన కాంటాలు వేసి ఎగుమతులు చేయించాలన్న ఆలోచన ప్రజాప్రతినిధుల్లో కలగడం లేదు. ఒకరిద్దరు అధికారులు రైతుల సమస్యల పట్ల సానుకూలంగా స్పందించిన క్షేత్రస్థాయిలో ప్రతికూల పరిస్థితులు ఏర్పడుతున్నాయి. మొక్కజొన్న రైతుల పరిస్థితి మరింత దయనీయంగా మారింది. దీనికి తోడు కొనుగోలు కేంద్రాల్లో వ్యాపారులకు పెద్దపీట వేయడం ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. ఈ ఏడాది ఖమ్మంజిల్లాలో మొక్కజొన్నను గణనీయ విస్తీర్ణంలో సాగు చేశారు. సుమారు రెండున్నర లక్షల ఎకరాల్లో సాగు చేయగా ఎకరాకు 40 క్వింటాళ్ల వరకు దిగుబడి వచ్చింది. అయితే కొన్ని చోట్ల 40 క్వింటాళ్లకు పైబడి కూడా దిగుబడి వచ్చినట్లు రైతులు తెలిపారు. మొక్కజొన్న కొనుగోలు కేంద్రాల వద్ద ఇబ్బందులు పడలేక ప్రైవేటు వ్యాపారులకు మొక్కజొన్న రైతులు విక్రయిస్తున్నారు. అయితే రైతుల వద్ద రూ.1,600 లేదా రూ. 1,700ల చొప్పున కొనుగోలు చేసిన ప్రైవేటు వ్యాపారులు వాటిని తీసుకు వచ్చి ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో రూ.2,400 ప్రభుత్వం నిర్ణయించిన మద్దతు ధర ప్రకారం విక్రయిస్తున్నారు. కొనుగోలు కేంద్రాల్లో ఉండే అధికారులు ప్రైవేటు వ్యాపారులకే మొగ్గు చూపుతూ క్వింటాకు రూ.600 నుంచి రూ. 700ల వరకు లాభం చేకూర్చేవిధంగా వ్యవహరిస్తూ తమ వాటా తాము పుచ్చుకుంటున్నారన్న ఆరోపణలు సర్వత్రా వినవస్తున్నాయి. మొక్కజొన్నల కొనుగోలు కేంద్రాల్లో ప్రైవేటు వ్యాపారులకు అవకాశం కల్పించకుండా రైతులు తీసుకు వచ్చిన మొక్కజొన్నలు మాత్రమే కొనుగోలు చేయాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు. మొత్తంగా ఈ ఏడాది మొక్కజొన్న, ధాన్యం పండించడం రైతులకు శాపంగా మారింది. మునుపెన్నడు లేని రీతిలో వ్యవసాయ ఉత్పత్తులను విక్రయించడానికి రైతులు నానా ఇబ్బందులు పడుతున్నారు.

**కొనుగోళ్లపై పరిమితులు :**

మొక్కజొన్నల కొనుగోళ్లపై పరిమితులు విధిస్తున్నారు. ఇప్పటికే నెల రోజులు గడిచినా పండించిన పంటను విక్రయించలేక ఇబ్బందులు పడుతున్న రైతులకు ఇప్పుడు ఆన్‌లైన్ సమస్యలు ఎదురయ్యాయి. రైతు కుటుంబాలు రోజుల తరబడి ఏఈవో, సహకార సంఘాల చుట్టూ తిరగాల్సి వస్తుంది. జిల్లా అధికారులు ప్రతి కొనుగోలు కేంద్రానికి పరిమితి విధించడంతో ఉదయం 10 నుంచి 11 గంటల మధ్యే రైతుల వద్ద నుంచి ఆన్‌లైన్ పద్ధతిలో బోటనవేలు ముద్ర తీసుకుంటున్నారు. 11 గంటల తర్వాత వచ్చిన రైతులు మొక్కజొన్నలు విక్రయించేందుకు ఆన్‌లైన్ చేసుకునే ప్రయత్నం చేయగా సర్వర్ పని చేయడం లేదు. అధికార యంత్రాంగం పరిమితులు విధించడం వల్లే సర్వర్లు పని చేయడం లేదని రైతులు ఆరోపిస్తున్నారు. శనివారం చింతకాని మండలం నాగులవంచ సొసైటీ వద్ద మొక్కజొన్నలు విక్రయించేందుకు ఆన్‌లైన్ చేయడానికి వచ్చిన రైతులు పెద్ద సంఖ్యలో బారులు తీరారు. చింతకాని మండలంలో పండించిన మొక్కజొన్నలో ఇప్పటికీ కనీసం 30 శాతం కూడా కొనుగోలు చేయలేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పరిమితులు లేకుండా మొక్కజొన్నలు కొనుగోలు చేసేవిధంగా చర్యలు తీసుకోవాలని ఆన్‌లైన్ నమోదును రద్దు చేయాలని రైతులు కోరుతున్నారు.

జలాశయాల్లో చేపల పెంపకంపై

## 3 రోజుల శిక్షణ విజయవంతం



ప్రజాపక్షం/కూసుమంచి:పివి నరసింహారావు తెలంగాణ పశువైద్య విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర మత్స్యశాఖ సహకారంతో, భారతీయ వ్యవసాయ పరిశోధన మండలి ఆర్థిక సహకారంతో పాలేరు మత్స్య పరిశోధన స్థావరంలో నిర్వహించిన జలాశయాలలో చేపల పెంపకం, యాజమాన్య పద్ధతులు అనే అంశంపై మూడు రోజుల నైపుణ్యాభివృద్ధి శిక్షణా కార్యక్రమం విజయవంతంగా ముగిసింది. ఈకార్యక్రమానికి ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, నల్గొండ, మహబూబాబాద్, నాగర్‌కర్నూల్, ఖమ్మం జిల్లాల నుండి 25 మంది మత్స్యకారులు పాల్గొన్నారు. ముఖ్య అతిథిలుగా పాలేరు సర్పంచ్ బానోతు నాగేశ్వరరావు నాయక్ మాట్లాడుతూ తెలంగాణ మత్స్యకారులు, మత్స్యరైతులు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సబ్సిడీ పథకాలు, బ్యాంకు రుణాలను వినియోగించుకొని ఆక్వాకల్చర్ రంగంలో మరింత అభివృద్ధి సాధించాలని కోరారు. చివరిలో పాల్గొన్న తెలంగాణ మత్స్యకారులకు ప్రశంస పత్రాలు అందజేశారు. ఈకార్యక్రమంలో మత్స్య పరిశోధన స్థారం పాలేరు అధిపతి, సీనియర్ మత్స్య శాస్త్రవేత్త డాక్టర్ ఎం శ్యాం ప్రసాద్, మత్స్య శాస్త్రవేత్త బి రవీందర్, ఆత్మ అశ్వారావుపేట డివిజన్ బ్లాక్ టెక్నాలజీ మేనేజర్ జి శ్రీనివాసరావు, యంగ్ ప్రొఫెషనల్ నాగరాజు, బానోతు దివ్య, పాల్గొన్నారు.

## మే చివరిలో రెండవ విడత ఇందిరమ్మ ఇండ్లు

• సమస్యల పరిష్కారానికే ప్రాధాన్యత • ప్రతి దరఖాస్తుకూ సమాధానం • ప్రజా దర్బార్‌లో మంత్రి పొంగులేటి



ప్రజాపక్షం/ ఖమ్మం : రాష్ట్రంలో మే నెల చివరిలో రెండవ దఫా ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తున్నట్లు రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. లబ్ధిదారులకు నేరుగా బ్యాంకు ఖాతాల్లోనే నిధులు జమ చేస్తూ పారదర్శకతకు పెద్ద పీట వేశామని తెలిపారు. మొదటి దఫాలో 4.5 లక్షల ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయగా రెండవ దఫాలో కూడా పెద్ద సంఖ్యలో ఇండ్లను మంజూరు చేస్తామని ఆయన తెలిపారు. శనివారం ఖమ్మంజిల్లా తిరుమలాయపాలెం ప్రజాపరిషత్ కార్యాలయం వద్ద ప్రజా దర్బార్ నిర్వహించారు. మంత్రితో పాటు ప్రజా దర్బార్‌లో కలెక్టర్ దివాకర టిఎస్, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ పాలేరు నియోజకవర్గంలో ప్రతి మండలాన్ని మూడు క్లస్టర్లుగా విభజించి ప్రజల వద్ద నుంచి నేరుగా దరఖాస్తులను స్వీకరించి అక్కడికక్కడే సమస్యలను పరిష్కరిస్తున్నట్లు మంత్రి తెలిపారు. ఇప్పటి వరకు నిర్వహించిన ప్రజా దర్బార్ కార్యక్రమంలో 14,700 దరఖాస్తులు వచ్చాయని వీటిలో అధిక భాగం ఇందిరమ్మ ఇండ్లు, భూ సమస్యలు, పింఛన్లు, ఉచిత విద్యుత్ కోరుతూ వచ్చినవి అని మంత్రి తెలిపారు. అక్కడికక్కడే పరిష్కరించే వాటికి వెంటనే పరిష్కారం చూపుతున్నామన్నారు. ధరణిలో చిక్కుముడులకు భూ భారతి పరిష్కారం చూపుతుందన్నారు. గతంలో సర్వే నెంబర్‌లో కొంత నిషేధిత భూమి ఉంటే మొత్తం సర్వే నెంబర్‌ను నిషేధిత జాబితాలో చేర్చారని ఇప్పుడు అలా జరగదని మంత్రి రైతులకు హామీ ఇచ్చారు. సాదా బైనామా ద్వారా పేదలకు న్యాయం చేస్తామని ధరణిలోని అవకతవకలను సరిదిద్దేందుకే భూ భారతి తీసుకు వచ్చామన్నారు. రైతులు పండించిన ప్రతి గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని మంత్రి హామీ ఇచ్చారు. బిఆర్ఎస్ నేతలు రైతులకు బేడీలు వేసి ఇప్పుడు రైతుల పట్ల సానుభూతి మాటలు మాట్లాడడం విడ్డూరంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మద్దులపల్లి మార్కెట్ కమిటీ ఛైర్మన్ హరినాథ్‌బాబు, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## విద్యతోనే ఉన్నత భవిష్యత్తు

చైర్‌పర్సన్ కాపా చంద్రకళ



ప్రజాపక్షం/వైరా:వైరా మున్సిపాలిటీ పరిధిలోని 8వ వార్డులో పదో తరగతిలో 500 పైగా మార్కులు సాధించిన విద్యార్థులను ఉద్దేశించి వైరా మున్సిపల్ చైర్‌పర్సన్ డాక్టర్ కాపా చంద్రకళ మురళీకృష్ణ, వైరా ఎస్సై పుప్పాల రామారావు అభినందించారు. శుక్రవారం బ్రాహ్మణపల్లి 8వ వార్డు అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో కౌన్సిలర్ చిలకా చిన్న కోటయ్య అధ్యక్షతన విద్యార్థులకు సన్మాన కార్యక్రమం డాక్టర్ బిఆర్.అంబేద్కర్ బాబు, జగజ్జీవన్‌రావు విగ్రహాల ప్రాంగణంలో నిర్వహించారు. ముఖ్య అతిథులుగా వైరా మున్సిపల్ చైర్‌పర్సన్ డాక్టర్ కాపా చంద్రకళ, వైరా ఎస్సై పుప్పాల రామారావు, కాంగ్రెస్ పార్టీ డాక్టర్ సెల్ జిల్లా చైర్మన్ డాక్టర్ కాపా మురళీకృష్ణ హాజరయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థులను అభినందిస్తూ ఘనంగా శాలువాలతో సన్మానించారు. అనంతరం వారు మాట్లాడుతూ చదువుతూనే ఉన్నత భవిష్యత్తు సాధ్యమవుతుందని, ఎట్టి పరిస్థితుల్లో చదువును నిర్లక్ష్యం చేయవద్దన్నారు. సమాజంలో చదువుతూనే గౌరవం పొందవచ్చని అన్నారు. ఇటువంటి మంచి కార్యక్రమాన్ని నిర్వహించిన 8వ వార్డు కౌన్సిలర్ చిలకా చిన్న కోటయ్య వారు ప్రత్యేకంగా అభినందించారు. అనంతరం కౌన్సిలర్ చిలకా చిన్న కోటయ్య మాట్లాడుతూ తల్లిదండ్రులు ఎంతో కష్టపడి తమ పిల్లలు ఉన్నతంగా ఉండాలని ఆకాంక్షతో చదివిస్తున్నారని వారి ఆకాంక్షకు అనుగుణంగా ఉత్తమ ప్రతిభతో ఉన్నత ఫలితాలతో కన్న తల్లిదండ్రులకు ఉన్న ఊరుకు ప్రాంతానికి పేరు ప్రతిష్టలు తెచ్చి పెట్టాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో అభివృద్ధి కమిటీ సభ్యులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## పేదల సొంతింటి కల నెరవేరుతోంది

• ఎమ్మెల్యే డా.తెల్లం వెంకట్రావ్



ప్రజాపక్షం/భద్రాచలం :ఇందిరాజ్యంలోని ప్రజాపాలనలో పేదల సొంతింటి కల నెరవేరు తతోందని ఎమ్మెల్యే డా.తెల్లం వెంకట్రావ్ అన్నారు. దుమ్ముగూడెం మండల పరిధిలోని పెద్దనల్లబెల్లి గ్రామంలో మట్ట సురేష్ ప్రభుత్వ చేయూతతో నిర్మించుకున్న ఇందిరమ్మ ఇంటిని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే పేదల ప్రభుత్వం అని, పేదలకు మేలు చేసేందుకు అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి ప్రభుత్వం అమలు చేస్తోందని చెప్పారు. అర్హులైన ప్రతీ ఒక్కరికీ ఇందిరమ్మ ఇళ్లు ఇచ్చేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని, బిల్లుల చెల్లింపులు కూడా సజావుగా సాగుతున్నాయన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజాప్రభుత్వం ప్రజాసంక్షేమానికి కట్టుబడి పనిచేస్తుందని చెప్పారు. ఈ సందర్భంగా కుటుంబంలోని మహిళకు నూతన వస్త్రాలతో పాటు ఎంఎల్ఏ మిఠాయిని అందజేశారు. అనంతరం అదే గ్రామంలో జరుగుతున్న ఉపాధి హామీ పనులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మండల అధికారులు, కాంగ్రెస్ నాయకులు, గ్రామప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## 15న జరిగే గ్రామీణ బంద్‌ను జయప్రదం చేయండి

జాజిరి శ్రీనివాస్



ప్రజాపక్షం/సత్తుపల్లి:ఉపాధి హామీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని, వీబీజీ రాంజీ చట్టాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 15న జరిగే గ్రామీణ బంద్‌ను జయప్రదం చేయాలని ఆల్ ఇండియా అగ్రికల్చర్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కమిటీ సభ్యులు జాజిరి శ్రీనివాస్ పిలుపునిచ్చారు. శనివారం మండల పరిధిలోని బేతుపల్లిలో ఉపాధి కూలీలతో మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ చట్టాన్ని రద్దు చేసి కార్మికుల కనీస సౌకర్యాల బాధ్యత నుంచి తప్పుకుందని విమర్శించారు. రెండు నెలలుగా పెండింగ్ వేతనాలు విడుదల కావడం లేదని, పని ప్రదేశాల్లో తాగునీరు, టెంట్, ఓఆర్ఎస్, మెడికల్ కిట్ లేవని తెలిపారు. రెండు సార్లు ఫోటో తీసే విధానాన్ని రద్దు చేయాలని, ఏటా 200 పనిదినాలు, రోజుకు రూ.600 కూలి ఇవ్వాలని, సమ్మర్ అలవెన్స్ కొనసాగించాలని, పింఛన్లు పెంచాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి కువ్వారపు లక్ష్మణరావు, నల్లంటి జ్యోతి, గద్దల గంగరాజు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ మండల అధ్యక్షుల నియామకం

ప్రజాపక్షం/ ఖమ్మం : ఖమ్మం జిల్లాలోని పలు మండలాలకు కాంగ్రెస్ అధ్యక్షులను నియమిస్తూ టిపిసిసి అధ్యక్షులు మహేష్‌కుమార్ గౌడ్, కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ శనివారం జాబితాను విడుదల చేశారు. రఘునాథపాలెం మండల కాంగ్రెస్ అధ్యక్షునిగా కేలోత్ దేవ్‌సింగ్, తిరుమలాయపాలెం మండల అధ్యక్షునిగా కొప్పుల అశోక్, ఖమ్మం రూరల్ మండల అధ్యక్షునిగా తోట వీరభద్రం, కూసుమంచి మండల అధ్యక్షులుగా బజ్జూరి వెంకటరెడ్డి, నేలకొండపల్లి మండల అధ్యక్షులుగా కొడాలి గోవిందరావు ను నియమిస్తూ జాబితాను విడుదల చేశారు. ఏదులాపురం మున్సిపాలిటీ కాంగ్రెస్ అధ్యక్షునిగా బానోత్ కిషోర్, ముదిగొండ మండల అధ్యక్షునిగా గుడిపూడి బుచ్చిరామయ్య, చింతకాని మండల అధ్యక్షునిగా కన్నెబోయిన గోపి యాదవ్, బోనకల్ మండల అధ్యక్షునిగా కర్నాటి రామకోటేశ్వరరావు, మధిర మండల అధ్యక్షునిగా విజయ్, ఎర్రుపాలెం మండల అధ్యక్షునిగా శ్రీనివాసరెడ్డి, మధిర పట్టణ అధ్యక్షులుగా వెంకటేశ్వర్లును నియమిస్తూ జాబితానుజాబితాను విడుదల చేశారు.

## రహదారిని పరిశీలించిన ఇఎన్‌సి చీఫ్ జోగారెడ్డి



ప్రజాపక్షం/చింతకాని :చింతకాని మండలం మత్కేపల్లి ఆర్అండ్‌బి క్రాస్ రోడ్డు నుంచి జగన్నాధపురం వరకు ఇటీవల నూతనంగా నిర్మించిన కనెక్టింగ్ రహదారిని పంచాయతీరాజ్ శాఖ రాష్ట్ర ఇంజనీరింగ్ ఇన్ చీఫ్ (ఇఎన్‌సి) జోగారెడ్డి శనివారం పరిశీలించారు. ఈ రహదారిని నిర్మాణానికి ప్రభుత్వం రూ కోటి నిధులను మంజూరి చేసినట్లు ఆయన తెలిపారు. రహదారి నాణ్యత, డివైడర్లను ఆయన పరిశీలించారు. ఆయన వెంట పంచాయతీరాజ్ శాఖ ఎస్ఈ వెంకటరెడ్డి, ఈఈ మహేశ్ బాబు, ఎఇ రఘు తదితరులు ఉన్నారు.

## మండల, పట్టణ నూతన అధ్యక్షులుగా పారుపల్లి, తలుపుల



ప్రజాపక్షం/ మధిర: కాంగ్రెస్ పార్టీ సంస్థాగత కమిటీల రూపకల్పనలో భాగంగా నియోజకవర్గంలో ఎట్టకేల కు సుదీర్ఘ కాలం తర్వాత మండల అధ్యక్షులు నియమానికి తెరలేసింది. నాలుగు సార్లు మధిర నియోకవర్గానికి ప్రాతినిధ్యం వహిస్తున్న ప్రస్తుత డిప్యూటిసిఎం మల్లు భట్టివిక్రమార్క సుదీర్ఘ కాలం తర్వాత మధిర నియోజకవర్గ వ్యాప్తంగా కొత్త కమిటీలను నియమించారు. డిప్యూటీ సిఎం సి ఫార్సు మేరకు కొత్త కమిటీలను జిల్లా అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ ప్రకటించారు. నియోజకవర్గ పరిధిలోని ఐదు మండలాలకు సంబంధించి అధ్యక్షులను మధిర నియోజకవర్గ కేంద్ర పరిధిలోని మండల, పట్టణ అధ్యక్షుల పేర్లను ప్రకటించారు. మధిర మండల అధ్యక్షునిగా పారుపల్లి విజయకుమార్, పట్టణ అధ్యక్షులు తలుపుల వెంకటేశ్వర్లు ముదిగొండ మండల అధ్యక్షునిగా గుడిపూడి బుచ్చిరామయ్య, డిప్యూటీ సిఎం మల్లు భట్టివిక్రమార్కకు, జిల్లా అధ్యక్షులు నూతి సత్యనారాయణకు, పిసిసి అధ్యక్షులు మహేష్‌కుమార్‌గౌడ్‌లకు కృతజ్ఞతలు తెలిపారు.

## అకాల వర్షంతో తడిసిన ధాన్యం..రైతుల ఆందోళన

• కొనుగోలు కేంద్రాల్లో నెల రోజులుగా పేరుకుపోయిన ధాన్యం
• కాటాలు వేసినా లారీలు పంపక రైతులకు ఇబ్బందులు



ప్రజాపక్షం/ములకలపల్లి:ధాన్య కొనుగోళ్లలో అధికారుల నిర్లక్ష్యం కారణంగా రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. శుక్రవారం కురిసిన అకాల వర్షాలకు కొనుగోలు కేంద్రాల వద్ద ఉన్న ధాన్యం తడిసిపోవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. ధాన్యం కాటాలు వేయడంలో ఆలస్యం జరగడంతో వర్షానికి ధాన్యం నష్టపోయిందని రైతులు వాపోతున్నారు. మరో వైపు కాటాలు వేసి పది రోజులు గడిచినా సంబంధిత అధికారులు లారీలు పంపకపోవడంతో ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోనే నిల్వ ఉంది. నెల రోజులుగా ధాన్యం కేంద్రాల్లోనే ఉండిపోవడంతో రైతులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. వెంటనే ధాన్యాన్ని తరలించి కొనుగోళ్లు పూర్తి చేయాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు. అలాగే కొనుగోలు ప్రక్రియలో మిల్లర్లు క్వింటాకు ఐదు నుండి పది కేజీల వరకు అదనంగా తీసుకుంటున్నారని రైతులు ఆరోపిస్తున్నారు. ఈ వ్యవహారంపై అధికారులు వెంటనే స్పందించి పారదర్శకంగా ధాన్య కొనుగోళ్లు నిర్వహించాలని రైతులు కోరుతున్నారు.

## చింతకాని మండల కాంగ్రెస్ అధ్యక్షుడిగా గోపి నియామకం



ప్రజాపక్షం/చింతకాని:చింతకాని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా మండలపరిధిలోని బస్వాపురం గ్రామానికి చెందిన కన్నెబోయిన గోపి నియమితులయ్యారు. శనివారం పిసిసీ, జిల్లా అధ్యక్షుడు నూతి సత్యనారాయణ ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేశారు. గోపి మొదటి నుంచి కాంగ్రెస్ పార్టీకి భట్టి విక్రమార్క శిష్యుడిగా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా పనిచేశారు. ఈ సందర్భంగా గోపి మాట్లాడుతూ తన పై నమ్మకంతో ఈనియామకం చేపట్టినందుకు భట్టి విక్రమార్కకు, పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, జిల్లా అధ్యక్షుడు నూతి సత్యనారాయణ, మాజీ జిల్లా అధ్యక్షుడు పువ్వాళ్ళ దుర్గా ప్రసాద్‌కు మండల అధ్యక్షుడు అంబటికి కృతజ్ఞతలు తెలిపారు. గోపి నియామకం పట్ల మండల కాంగ్రెస్ నాయకులు అంబటి వెంకటేశ్వర్లు, మడుపల్లి భాస్కర్, కొప్పుల గోవిందరావు, కూరపాటి కిషన్కర్, కిలారు మనోహర్‌బాబు, బండెల నాగార్జున, మహిళా అధ్యక్షురాలు తోటకూరి ప్రగతి హర్షం వ్యక్తం చేశారు.

# కాంగ్రెస్ మాటల ప్రభుత్వం కాదు.. చేతల సర్కార్

ప్రతీ ఏడాది వర్ధన్నపేట నియోజకవర్గానికి రూ.50-60 లక్షల నిధులు మంజూరు

మంత్రి డాక్టర్ కడియం కావ్య



**ప్రజాపక్షం/వర్ధన్నపేట :** వర్ధన్నపేటలో 46 లక్షల 90 వేల రూపాయలతో ఆకేరు వాగు మీద చెక్ డ్యాం శాశ్వత మరమ్మత్తు పనులకు స్థానిక శాసన సభ్యులు కె.ఆర్ నాగరాజుతో కలసి వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య శంకుస్థాపన చేశారు.అనంతరం ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా ఏర్పాటు చేసిన రైతు వారము కార్యక్రమంలో పాల్గొని ఎంపీ డాక్టర్ కడియం కావ్య ప్రసంగించారు.ఈ సందర్భంగా వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ గత పాలకులు ప్రజల సమస్యలు ఏనాడు పట్టించుకోలేదని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాతే నియోజకవర్గ అభివృద్ధి పనులు వేగంగా జరుగుతున్నాయని పేర్కొన్నారు. ఏరియా ఆసుపత్రిలో వైద్యురాలిగా పనిచేసిన రోజుల్ని గుర్తు చేసుకున్న ఎంపీ.. అప్పట్లో వర్షాలు వస్తే రోడ్లపై పెద్ద ఎత్తున నీరు నిలిచిపోయి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడేవారని తెలిపారు. "ఆరేళ్లు ఇక్కడ వైద్యురాలిగా పనిచేసిన సమయంలో ఆ సమస్యను ఎన్నిసార్లు చూసినా.. గత ఎమ్మెల్యే దానిపై కనీస ఆలోచన కూడా చేయలేదన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత స్థానిక ఎమ్మెల్యే కే.ఆర్ నాగరాజు చొరవతో శాశ్వత మరమ్మత్తు పనులు ప్రారంభమవుతున్నాయని తెలిపారు. ప్రజలు ఇకపై వర్షాకాలంలో ఇబ్బందులు పడకుండా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. "కాంగ్రెస్ మాటల ప్రభుత్వం కాదు.. చేతల ప్రభుత్వం" అని స్పష్టం చేశారు. ప్రజలకు ఉపయోగపడే పనులకే ప్రాధాన్యత ఇస్తున్నామని పేర్కొన్నారు. ఇప్పటికే తన ఎంపీ నిధుల నుంచి రూ.1.25 కోట్లు వర్ధన్నపేట నియోజకవర్గ అభివృద్ధికి మంజూరు చేశానని, ప్రతి ఏడాది రూ.50 నుంచి రూ.60 లక్షల వరకు అభివృద్ధి పనులకు కేటాయిస్తున్నామని వెల్లడించారు. ఎమ్మెల్యే కే.ఆర్ నాగరాజు గారు నియోజకవర్గ సమస్యలను నిత్యం తెలుసుకుంటూ అభివృద్ధి కోసం కృషి చేస్తున్నారని ప్రశంసించారు. "ఈ నియోజకవర్గానికి ఆడబిడ్డగా నా వంతు సహాయ సహకారాలు ఎప్పటికీ అందిస్తూనే ఉంటాను" అని ఎంపీ కడియం కావ్య పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న 'ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక' ద్వారా 90 రోజుల వ్యవధిలో ప్రభుత్వ సేవలను ప్రజలకు చేరవేస్తూ, పెండింగ్ సమస్యలకు వేగంగా పరిష్కారం చూపడం జరుగుతోందని తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ సారంగపాణి, వైస్ చైర్మన్ శోభారాణి, ఇరిగేషన్ ఎస్ఈ రాంప్రసాద్, ఈఈ కిరణ్ కుమార్, డీఈ రాజు, ఏఈ అమర్నాథ్ మార్కెట్ చైర్మన్ వెంకటయ్య, టెంపుల్ చైర్మన్ ప్రభాకర్, ఇతర ప్రజాప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌తో నెరవేరిన సొంతింటి కల



**ప్రజాపక్షం/కమలాపూర్:** పది నెలల క్రితం ఓ నిరుపేద కుటుంబానికి చెందిన కూలి రైతు అయ్యా సారు నేను పూరి గుడిసెలో నివాసం ఉంటున్న... వానొస్తే తడుస్తున్న... ఎండకు ఎండుతున్న అని హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ వొడితల ప్రణవ్ బాబు దృష్టికి విన్నవించగా, స్పందించిన ప్రణవ్ కమలాపూర్ మండల పరిధీలోని శనిగరం గ్రామ నాయకులతో ఇందిరమ్మ ఇంటిని మంజూరు చేయమని ఆదేశించగా, ఆరోజు మంజూరు చేసిన ఇందిరమ్మ ఇల్లు తను కట్టుకోవాలనుకున్న స్వప్నం శనివారం హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జీ వొడితల ప్రణవ్ చేతుల మీదుగా రిబ్బన్ కట్ చేసి ఇంట్లోకి వచ్చిన తన కలను నెరవేర్చుకున్నాడు. ఈ సందర్భంగా లబ్ధిదారులు మంగళహారతులతో ఘన స్వాగతం పలికారు. అనంతరం ప్రణవ్ మాట్లాడుతూ... ఇచ్చిన మాట నిలబెట్టుకున్నామని, కమలాపూర్ మండలానికి రెండవ విడతలో మరిన్ని ఇళ్ళను కేటాయించి అర్హులైన లబ్ధిదారులను ఆదుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కమలాపూర్ మండల నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా రైతు వారోత్సవ వేడుకలు



**ప్రజాపక్షం/వేలేరు :** వేలేరు మండలకేంద్రంలోని రైతు వేధికలో ప్రజాపాలనప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో బాగంగా శనివారం హనుమకొండ జిల్లా నీటిపారుదలశాఖ అధికారి కిషన్ ప్రసాద్ అధ్యక్షతన మండలంలోని వివిధ గ్రామాల రైతులకు సాగునీటి పారుదల గూర్చి సమావేశం నిర్వహించారు ఈసంధర్భంగా వారు మాట్లాడుతూ ఎంఎల్ఏ కడియం శ్రీహరి సహకారంతో రానున్న ఆగస్టు చివరి వరకు మండలంలోని వివిధ గ్రామాల చెరువులు,కుంటలలో నల్ల మట్టిని రైతుల పొలాలకు సరఫరా చేయడమేకాకుండా లిఫ్ట్ ద్వారా సాగునీరును నింపడం జరుగుతోందని తెలిపారు.కార్యక్రమంలో సర్పంచ్‌లు బిల్ల యాదగిరి,కూరపాటి అశోక్,బత్తుల శ్రీనివాస్,నీటిపారుదల శాఖ అధికారులు ముత్తు రామ్‌రెడ్డి,ఎఇ కవిత,శ్రీనివాస్,శ్రావణి,వివిధ గ్రామాల రైతులు తదితరులు పాల్గొన్నారు.

## గుండె పోటుతో ఉపాధిహామీ కూలీ మృతి



**ప్రజాపక్షం/వేలేరు :** వేలేరు మండలంలోని సోడశపల్లిలో విషాధఘటన చోటుచేసుకుంది.గ్రామానికి చెందిన కీర్తి కొమురయ్య అకస్మాత్తుగా గుండె పోటుతో మృతి చెందాడు,మృతుడు జాతీయ గ్రామీణ ఉపాధిహామీ(ఎంజిఎన్ఆర్ఇజిఎస్) పథకంలో బాగంగా శనివారం గ్రామశివారులోని ఎర్రకుంటలో జరుగుతున్న జాతీయ గ్రామీణఉపాధిహామీ పథకం పనులు చేయుక్ర మంలో అకస్మాత్తుగా గుండె పోటు రావడంతో అక్కడికక్కడే కుప్పకూలి పడిపోడంతో సహచర కూలీలు గమనించి చికిత్స నిమిత్తం హాస్పిటల్‌కు తరలించేక్రమంలో మృతి చెందిన ఘటన వెలుగులోకి వచ్చింది గ్రామస్తులు,ఎంపిడిఓ లక్ష్మీ ప్రసన్న తెలిపిన వివరాల ప్రకారం మృతుడు రోజువారిగా నిర్వహించే జాతీయగ్రామీణఉపాధిహామీ పథకం పనులు చేయుచుండగా అకస్మాత్తుగా క్రింద పడిపోగా వెంటనే చికిత్స నిమిత్తం హాస్పిటల్‌కు తరలించేక్రమంలో అకస్మాత్తుగా మరణించాడని తెలిపారు.మృతుని కుటుంబానికి కేంద్ర,రాష్ట్రప్రభుత్వాలు తక్షణమే ఆర్థిక సహాయం చేయదంతో పాటుగా కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలని గ్రామస్తులు,కుటుంబసభ్యులు కోరుతున్నారు.ఈసంఘటనా స్థలాన్ని ఎంపిడిఒ లక్ష్మీ ప్రసన్న,ఎపిఒ విజయ,టి ఎ కరుణాకర్,ఇసి ప్రదీప్ ఫీల్డ్ అసిస్టెంట్లు కొయ్యడ స్వామి,ఆకుల మల్లన్న తదితరులు పాల్గొన్నారు.

## మార్కండేయ కాలనీలో ఉచిత నేత్ర వైద్య శిబిరం



**ప్రజాపక్షం/నర్సంపేట :** మార్కండేయ కాలనీలో శరత్ మాక్స్ విజన్ ఆధ్వర్యంలో ఆఫ్తామాలజిస్ట్ మమతచే ఉచిత కంటి వైద్య శిబిరాన్ని శనివారం నిర్వహించారు. ఈ వైద్య శిబిరంలో 50 మందికి పైగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆప్తమాలజిస్ట్ మమత మాట్లాడుతూ చాలా వరకు వయసుపైబడిన వారు కంటికి సంబంధించిన క్యాట్రాక్ట్, టెరీజియం, చూపు మందగించుట, రెటీనా వంటి సమస్యలు ఎక్కువగా ఉన్నట్లు తెలిపారు. పేదవారికి ఉచితంగా ఆపరేషన్లు చేయిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ వర్కర్ ఎర్ర పల్లవి మార్కండేయ కాలనీ అధ్యక్షులు పెండెం శివానంద్, సలహాదారులు జడల శ్రీనివాస్, పెండెం రాజేశ్వరి తో పాటు పలువురు కాలనీవాసులు పాల్గొన్నారు.

## వివాహిత మహిళ అదృశ్యం

**ప్రజాపక్షం/మహాదేవపూర్:** మండలకేంద్రానికి చెందిన నారా మాధురి అదృశ్యమైనట్లు ఎస్సై పవన్ కుమార్ తెలిపారు.మాధురి భర్త ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసామని తెలిపారు.మండలకేంద్రానికి చెందిన నారా రవికాంత్‌కు గత పది సంవత్సరాల క్రితం కామారెడ్డి జిల్లా జుక్కల్ మండలానికి చెందిన మాధురితో వివాహం జరిగినట్లు వీరికి ఒక కూతురు,ఒక కుమారుడు ఉన్నారని తెలిపారు.ఈ నెల 8వ తేదీన రాత్రి భోజనం చేసాక అందరూ పడుకున్నారు.ఈ క్రమంలో అర్ధరాత్రి 2 గంటల సమయంలో రవికాంత్ లేచి చూడగా తన భార్య మాధురి కనిపంచడం లేదని చుట్టుపక్కల గాలించినట్లు ఎక్కడ వెతికినా కనిపంచకపోవడంతో రవికాంత్ ఫిర్యాదు మేరకు శనివారం కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే

**ప్రజాపక్షం/తరిగొప్పుల:** మండలంలోని బొంతగట్టు నాగారానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ నాయకుడు ఎదునూరి చంద్రయ్య కూతురు వివాహం మండల కేంద్రంలోని రాజరాజేశ్వర ఫంక్షన్ హాల్‌లో జరుగగా ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి హాజరై నూతన వదూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో బారాస మండల అధ్యక్షుడు పిగిలి జగన్మోహన్ రెడ్డి, సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు కుర్ర మల్లయ్య, చిలువేరు లింగం, పొగాకుల రవి, తదితరులు పాల్గొన్నారు.

## బొడ్రాయి ప్రతిష్ఠాపన కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి కొండా సురేఖ



**ప్రజాపక్షం/వరంగల్ టౌన్ :** వరంగల్ లోని బిఆర్ నగర్ ప్రజలందరూ కలిసి ఎంతో అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్న నూతన బొడ్రాయి ప్రతిష్టాపన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా అటవీ, పర్యావరణ దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా బొడ్రాయికి విరాళంగా మంత్రి కొండా సురేఖ రూ. 1,00000 (లక్ష రూపాయలు) అందించడం జరిగింది. ఆలయ ప్రాంగణంలో పెద్ద ఎత్తున పూజా కార్యక్రమాలు నిర్వహించి వేదమంత్రాలు నడుమ అత్యంత భక్తి శ్రద్ధలతో ప్రతిష్ట కార్యక్రమాలు సాగాయి. ఈ సందర్భంగా మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ పట్టణ గ్రామీణ ప్రాంతాల్లో ఆధ్యాత్మిక కార్యక్రమాలు సామాజిక ఐక్యతకు బలాన్నిస్తాయని సాంప్రదాయాల పరిరక్షణతో పాటు సంస్కృతి వారసత్వాన్ని కాపాడడం ప్రతి ఒక్కరి బాధ్యత అని మంత్రి కొండా సురేఖ తెలిపారు. భక్తుల సౌకర్యార్థం ఆలయాల అభివృద్ధి,మౌలిక సదుపాయాలను కల్పించేందుకు కృషి చేస్తానని ఈ సందర్భంగా మంత్రి సురేఖ తెలిపారు.

## అధికారులు... నాలాలపై దృష్టి సారించండి

**ప్రజాపక్షం/ఖిలా వరంగల్:** వరంగల్ తూర్పు నియోజకవర్గం శివనగర్ 35వ డివిజన్ స్థానిక ఇండిపెండెంట్ కంటెస్టెడ్ కార్పొరేటర్ క్యాండిడేట్ మేరుగు అశోక్ మాట్లాడుతూ నాలాల పరిస్థితి పూర్తిగా అధ్వాన్నంగా ఉందని గులాబీ పూలతో నిరసన వ్యక్తం చేశారు. పది సంవత్సరాల అధికారంలో ఉన్న స్థానిక పాలకులకు ప్రజలు పలు మార్లు విన్నవించినా పట్టించుకోని పరిస్థితి వరంగల్ మహా నగరపాలక సంస్థలో పదవి కాలం పూర్తి అవడంతో ప్రస్తుతం ఇన్‌చార్జిగా నగర పాలక సంస్థ కమిషనర్‌కు బాధ్యతలు అప్పగించారు. ఇప్పటికైనా రానున్న రోజుల్లో వర్షాకాలం వస్తుంది కాబట్టి 35వ డివిజన్లో పూర్తిగా ముంపుకు గురయ్యే అవకాశం ఉంది కాబట్టి వీలైనంత త్వరగా పూర్తి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో 35వ డివిజన్ పద్మశాలి అధ్యక్షులు గడ్డం రవి, నాగుల బిక్షపతి, బజ్జూరి అంజయ్య, వెంగల్దాస్ కృష్ణ, వుగ్గే రమేష్, పాల సత్యం, కొత్తగట్టు శ్యామ్, జన్ను రాధ, చిదురాల సాయి, అంకతి అఖిల్, శ్రవణ్, సాయి విక్షిత్, రాహుల్, తదితరులు పాల్గొన్నారు.

# ఏటా 2 కోట్ల ఉద్యోగాల హామీ ఏమైంది?

తెలంగాణకు ఇచ్చిన విభజన హామీలు ఎక్కడ

ఎఐవైఎఫ్ వరంగల్ జిల్లా కార్యదర్శి మస్కా షుదీర్



**ప్రజాపక్షం/వరంగల్ :** ఏటా 2 కోట్ల ఉద్యోగాల హామీ ఏమైందని, తెలంగాణకు ఇచ్చిన విభజన హామీలు ఎక్కడ అని ఏఐవైఎఫ్ వరంగల్ జిల్లా కార్యదర్శి మస్కా షుదీర్ ప్రశ్నించారు. దేశ ప్రధాని నరేంద్ర మోదీ తెలంగాణ పర్యటన నేపథ్యంలో అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) ఆధ్వర్యంలో బహిరంగ లేఖను శనివారం విడుదల చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పదేళ్లుగా తెలంగాణ ప్రజలకు, యువతకు, నిరుద్యోగులకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ఇప్పుడు మళ్లీ కొత్త హామీలతో ప్రజలను మోసం చేయాలని కేంద్ర ప్రభుత్వం ప్రయత్నిస్తోందని ఆయన ఆరోపించారు. 2014 ఎన్నికల సమయంలో నరేంద్ర మోదీ దేశ యువతకు ప్రతి సంవత్సరం 2 కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామని హామీ ఇచ్చారని గుర్తు చేశారన్నారు. అయితే అధికారిక గణాంకాలు, పెరుగుతున్న నిరుద్యోగం, ఖాళీగా ఉన్న ప్రభుత్వ పోస్టులు, కాంట్రాక్ట్ విధానం విస్తరణ నేపథ్యంలో ఆ హామీ ఇప్పటికీ అమలు కాలేదని విమర్శించారు. అదేవిధంగా తెలంగాణకు విభజన సమయంలో ఇచ్చిన హామీలు ఏమయ్యాయని ప్రశ్నించారు. 2014 ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టంలో తెలంగాణకు ఇచ్చిన ముఖ్యమైన హామీలను కేంద్ర ప్రభుత్వం ఇప్పటికీ అమలు చేయలేదని ఆరోపించారు. ముఖ్యంగా బయ్యారం ఉక్కు ఫ్యాక్టరీ, కాజీపేట రైల్వే కోచ్ ఫ్యాక్టరీ ఏర్పాటు చేయలేదని, ఐఐటీ, ఐఐఎం, గిరిజన విశ్వవిద్యాలయాల పూర్తి స్థాయి అభివృద్ధి జరగలేదని, సాగునీటి ప్రాజెక్టులకు జాతీయ హోదా కల్పించలేదని తెలిపారు. తెలంగాణ యువతకు భారీ స్థాయిలో ఉపాధి అవకాశాలు కల్పించడంలో కేంద్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని, తెలంగాణ ప్రజల భావోద్వేగాలను ఉపయోగించుకుని రాజకీయ లాభాలు పొందడం తప్ప రాష్ట్ర అభివృద్ధికి చేసిందేమీ లేదని విమర్శించారు. ఈ కార్యక్రమంలో జగదీష్, రమేష్, రాజు, రవి తదితరులు పాల్గొన్నారు.

# జనగణనకు ప్రతీ ఒక్కరూ సహకరించాలి




కలెక్టర్ డాక్టర్ సత్య శారద

**ప్రజాపక్షం/ వరంగల్ :** జనగణన 2027 విజయవంతానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అన్నారు. జనగణన 2027లో భాగంగా నిర్వహించనున్న సెల్ఫ్ ఎన్యుమరేషన్ ప్రక్రియపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు శనివారం ఐఎంఏ హాల్ లో శనివారం సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, కూడా చైర్మన్ ఇనగాల వెంకట్రాంరెడ్డి, అదనపు కలెక్టర్ జి సంధ్యారాణి, డిఆర్ వో విజయలక్ష్మి ,సంబంధిత అధికారులు పాల్గొని ఐఎంఏ హాల్ నుండి పోచమ్మ మైదానం వరకు జనగణన పై నిర్వహించిన అవగాహన ర్యాలీని శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ దేశ అభివృద్ధి ప్రణాళికలకు జనగణన అత్యంత కీలకమని తెలిపారు. ప్రజలు స్వయంగా తమ కుటుంబ వివరాలను ఆన్‌లైన్ ద్వారా నమోదు చేసుకునే విధానమే సెల్ఫ్ ఎన్యుమరేషన్ చేసుకోవాలన్నారు. మే 10, రాత్రి 12.00 వరకు సెల్ఫ్ ఎన్యుమరేషన్ ముగియనున్నందున ప్రతి ఒక్కరు సెల్ఫ్ ఎన్యుమరేషన్ చేసుకోవాలన్నారు. 11నుండి జనగణన ఇంటింటి సర్వే ఉంటుందని ప్రతి ఒక్కరు సహకరించాలని జిల్లా కలెక్టర్ అన్నారు. ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు, వనరుల పంపిణీ, అభివృద్ధి కార్యక్రమాల రూపకల్పనలో జనగణన సమాచారం కీలక పాత్ర పోషిస్తుందన్నారు. ప్రజలు సరైన వివరాలను నమోదు చేసి జనగణన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ సందర్భంగా కూడా చైర్మన్ మాట్లాడుతూ జనగణన ఎన్యుమరేషన్ ప్రతి ఒక్కరు నమోదు చేసుకోవాలన్నారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ జి సంధ్యారాణి మాట్లాడుతూ జిల్లా జనాభా ప్రతిపాదికన నిధులు కేటాయించడంలో కూడా జనగణన ఉపయోగపడుతుందని, ప్రతి ఒక్కరు ఈ జనగణనను తప్పని సరిగా సెల్ఫ్ ఎన్యుమరేషన్ చేసుకోవాల్సిందిగా పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో జెడ్పిసిఓ రామిరెడ్డి, సిపిఓ చంద్రకళ, మండలాల తహసీల్దార్‌లు, వివిధ శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది, ఇతర ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# పేదల జీవితాల్లో వెలుగులు నింపడమే ప్రభుత్వ ధ్యేయం



ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశాలను ప్రారంభించిన ఎమ్మెల్యే కెఆర్ నాగరాజు

**ప్రజాపక్షం/వర్ధన్నపేట :** వర్ధన్నపేట, పర్వతగిరి మండలాల పరిధిలోని పలు గ్రామాల్లో ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశ కార్యక్రమాలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమాలకు ముఖ్య అతిథిగా వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు హాజరై రిబ్బన్ కట్ చేసి నూతన గృహాలను ప్రారంభించారు.వర్ధన్నపేట మండలంలోని కట్రాల గ్రామానికి చెందిన మహమ్మద్ షమీమ్ హమ్మద్ కుటుంబం, ఉప్పరపల్లి గ్రామానికి చెందిన కందగట్ల సుభద్ర – వెంకటేశ్వర్లు, తాళ్లపల్లి సుజాత – రాజు కుటుంబాలు, అలాగే పర్వతగిరి మండల పరిధిలోని పర్వతగిరి టౌన్‌కు చెందిన బొట్ల మహేంద్ర – కుమారస్వామి, కాసల మంగమ్మ – కుమారస్వామి, చింతకుంట్ల స్వరూప – బిక్షపతి, పటేల్ ఎలేంద్ర – నవీన్ కుటుంబాలు ప్రభుత్వం మంజూరు చేసిన రూ.5 లక్షల ఆర్థిక సహాయంతో తమ స్వంత ఇండ్ల నిర్మాణాన్ని పూర్తి చేసుకుని గృహప్రవేశం నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు లబ్ధిదారుల కుటుంబాలకు బట్టలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. కొత్త ఇంటిలో కుటుంబ సభ్యులు సుఖసంతోషాలతో, ఆరోగ్యంగా జీవించాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పేదల సంక్షేమాన్ని ప్రధాన లక్ష్యంగా పెట్టుకుని ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేస్తోందన్నారు. అర్హులైన ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాల ప్రయోజనాలు నేరుగా అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని తెలిపారు. ఈ కార్యక్రమాల్లో వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మహమ్మద్ ఆయుబ్, వర్ధన్నపేట మార్కెట్ చైర్మన్ నరుకుడు వెంకటయ్య, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## కాంగ్రెస్ నూతన కమిటీ ఎన్నిక



**ప్రజాపక్షం/దేవరుప్పుల:** టీపీసీసీ ఉపాధ్యక్షురాలు హనుమాండ్ల ఝాన్సి రెడ్డి, పాలకుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డి ఆదేశాల మేరకు మండలంలోని రామరాజుపల్లి గ్రామంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు నల్ల శ్రీరామ్ ఆధ్వర్యంలో నూతన కాంగ్రెస్ గ్రామ కమిటీని ఎన్నుకున్నారు. ఉప్పునూతల సురేష్‌ని గ్రామ కాంగ్రెస్ అధ్యక్షునిగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పార్టీ బలోపేతం చేసి పార్టీ సిద్దాంతాలను ప్రతి ఇంటికి తీసుకెళతామన్నారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, జిల్లా నాయకుడు ధర్మారెడ్డి, మండల నాయకులు అనిల్ కుమార్, యాకస్వామి, భాస్కర చారి, రవి, గణేష్, నాగరాజు, వెంకన్న, రాజేందర్, రవి, నరసయ్య, చంద్రశేఖర్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్లాస్టిక్ కవర్లకు బదులు బయోడిగ్రేడబుల్ కవర్లు



**ప్రజాపక్షం/ నర్సంపేట :** ప్రజా ఆరోగ్య రక్షణలోభాగంగా శనివారం ఉదయం ప్రీతి టిఫిన్ సెంటర్ లో ప్రజలకు హాని కలిగించే ప్లాస్టిక్ కవర్లకు బదులు బయోడిగ్రేడబుల్ కవర్లను హోటల్ యజమాని ప్రవీణ్ కు మున్సిపల్ చైర్ పర్సన్ పెండెం లక్ష్మీ రామానంద్ అందించారు. అనంతరం మున్సిపల్ చైర్ పర్సన్ మాట్లాడుతూ ఇలాంటి బయోడిగ్రెడబుల్ కవర్ల లో అధిక వేడి కలిగిన టీ,సాంబార్, ఇతర వేడిఆహార పదార్థాలు భుజించవచ్చన్నారు. వీటి వాడకం వల్ల క్యాన్సర్‌వ్యాధులు రావన్నారు. ఈబయో ఆరోగ్యకవర్లను, ఏఎస్ఆర్ స్వచ్ఛంద సంస్థ ద్వారా ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. అనంతరం మున్సిపల్ కమీషనర్ కాటం భాస్కర్ మాట్లాడుతూ భూమిలో కలిసిపోయే ఈ బయో ఆరోగ్యకవర్ వాడకం వల్ల ఎలాంటి అనారోగ్య సమస్యలు తలెత్తవన్నారు. ఎఎస్ఆర్ స్వచ్ఛంద సంస్థ నిర్వాహకుడు రాజశేఖర్‌మాట్లాడుతూ ప్రజల సహకారంతో ప్లాస్టిక్ వాడకాన్ని నిరోధించి, బయో ఆరోగ్యకవర్‌లను వాడుతూ ప్రజా ఆరోగ్యాన్నిరక్షించడానికి మున్సిపల్ శాఖతో పాటు స్వచ్ఛంద సంస్థలు కూడా ముందుంటాయన్నారు. బయో ఆరోగ్యకవర్లు కావలసిన వారు ఈ నెంబర్ 9985040978, 9848731408 లలో సంప్రదించాలన్నారు. ఈ కార్యక్రమంలో కన్స్యూమర్ ఫోరం జిల్లా అధ్యక్షుడు గిరిగాని సుదర్శన్ గౌడ్, ఎన్విరాన్మెంట్ ఆఫీసర్ నవీన్, మాజీ కౌన్సిలర్ మండల శ్రీనివాస్, ధోనాల రవి, హోటల్ యజమానులు నవీన్, కిరణ్, ప్రవీణ్, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## టెన్త్ మండల టాపర్లకు హెచ్‌ఎంలకు బిసిటిఎ పురస్కారం

**ప్రజాపక్షం/వరంగల్ టౌన్ :** హైదరాబాద్ రవీంద్రభారతిలో ఈనెల 11న టెన్త్ పరీక్షల్లో ఉత్తీర్ణులైన మండల టాపర్లకు ,ఆయా పాఠశాల హెడ్మాస్టర్లకు తమ యూనియన్ ద్వారా జ్యోతిబాపూలే పురస్కారాలు అందజేస్తామని బహుజన క్లాస్ టీచర్స్ అసోసియేషన్ (బిసిటిఏ) హనుమకొండ జిల్లా శాఖ అధ్యక్షులు తుమ్మ తిరుపతి, ప్రధాన కార్యదర్శి కందగట్ల సురేష్ లు ఒక ప్రకటనలో తెలిపారు. సోమవారం తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క చేత అవార్డులను అందజేస్తామన్నారు. టెన్త్ మండల టాపర్లు, పాఠశాలల హెడ్మాస్టర్లు ఈ కార్యక్రమానికి హాజరుకావాలని కోరారు.

